# శ్రీ వాసవీదేవి దివ్యకథ

సంపూర్ణ వచన కావ్యము - పూజావిధానము

నిత్యస్తోత్రాలు



NRI Vasavi Association, USA

www.nriva.org

## శ్రీ గణపతి పాట

గణనాధా గణనాధా
విఘ్న వినాశక గణనాధా
గణనాధా గణనాధా
భక్త పాలవరదాయకా
శరణ గతజన రక్షకా
సిద్ధి వినాయక చందన తిలక
శరణం శరణం భక్త రక్షకా
గణనాధా గణనాధా

## Sri Ganapathi Pata

Gananatha Gananatha
Vigna Vinashaka Gananatha
Gananatha Gananatha
Bhaktha Palavara Dayaka
Sharana Gathajana Rakshaka
Sidhi Vinayaka
Chandana Thilaka
Sharanam Sharanam
Bhaktha Rakshaka
Gananatha Gananathas

## వాసవి గాయత్రి

ఓం కాత్యాయాయ నామ విద్మహే
కన్యాకుమారిచ ధీమహి
తన్నో వాసమాంబ ప్రచోదయాత్

**Om Kathyaa Naaya Vidmahey**
**Kanya Kumar cha Dheemahee**
**Thannoh Vasavaambah Prochodayat**

# ఆదిపరాశక్తియే శ్రీ వాసవీకన్యక

కృతయుగంలో శుంభ, నిశుంభులను రాక్షసులనూ, మహిషాసురునీ ఏ పరాశక్తి విధించినదో, ఆ పరాశక్తియే ద్వాపరయుగమున యశోదా గర్భసంభూతయై శ్రీకృష్ణునికి సోదరియై శ్రీ యోగమాయకన్యా అనునామంతో విరజిల్లి కంసాది దానవులను సంహరింపజేసినది. కాని అసంఖ్యాకులగు దుష్టులతో నిండియున్న కలియుగములో దుష్ట సంహారమునకు ఎన్ని అవతారములు ధరించినను దుష్టశిక్షణ గావించనలవికాదనీ "అహింసాయుత విధానమే" ఆచరణీయమనీ ప్రేమ, అహింస, శాంతము, సత్యము, త్యాగము అను వానినే ఆయుధములుగా జేసికొని పోరాడి దుర్జనుల మనస్సులను మార్చి వారిని సజ్జనులుగా చేయు మార్గమే అనుసరణీయమని, ఆదిపరాశక్తి భావించినది. దానినే కలియుగమున యుగాదర్శధర్మముగానొనర్ప సంకల్పించి జైన బుద్ధాదులను అవతరింపజేసినది. వారు అహింసయే పరమధర్మమని ప్రచారం చేసి అఖిల ప్రపంచమును ప్రభావితమొనర్చిరి. అటుపై అహింసాయుత, వినూత్న పోరా విధానమును స్వయముగా ఆచరించి ఫలితార్థములు ప్రకటించుటకై ఆదిపరాశక్తి కలియుగమన కుసుమశ్రేష్టికి కుమార్తెయై జన్మించి 'వాసవీకన్యక' అను పేర ప్రసిద్ధినందినది. అధర్మవర్తనుడై ఆమెను పెండ్లియాడగోరిన విష్ణువర్ధన చక్రవర్తిని అంతమొందించుటకు తాను సంకల్పించియుండిన అహింసాయతమగు నూతన పోరాట విధానమును (సత్యాగ్రహ విధానమును) అనుసరించినది. ఆ విధానమున త్యాగముచేయుట "అంతిమ స్థితి" గా ప్రకటించుటకై ఒక మహోద్యమమును చేపట్టి చక్రవర్తి నిరంకుశత్వమునకు నిరసన తెలుపుతూ, నూటరెండు ఆర్యవైశ్య పుణ్యదంపతులతో కూడి అగ్నిలో ప్రవేశించినది. ఆ అపూర్వ త్యాగమహాత్యము వలన వేలాది దుష్టులకు కనువిప్పు కలిగినది. ఆ తల్లి త్యాగం అఖిల ప్రపంచాన్ని ప్రభావితము గావించినది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన భారతయ తత్వవేత్త డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ గార "వాసవి"ని "ప్రథమ సత్యాగ్రహి" యని ప్రశంసించిరి.

ఆ పావన వైశ్య వంశము నుండి జన్మించిన 'మహాత్మాగాంధి' 'వాసవి' చూపిన అహింసాయుత ధర్మమార్గమునే అనుసరించిన భరతమాత దాశ్యశృంఖలాలను తెగద్రెంచి 'సత్యాగ్రహమ'ను ఆయుధమును ధరించి ఆంగ్ల ప్రభుత్వాధికారాన్ని భారతభూమి

నుండి కూకటివేళ్ళతో పెకలించి వేసి "స్వాతంత్ర్యమును" సాధించిరి. వైశ్యకులోద్భవుడైన శ్రీ పొట్టి శ్రీరాములుగారు ఆ జగన్మాత 'వాసవి' చూపిన మార్గమునే అనుసరించి తన ఆత్మార్పణ ద్వారా ఆంధ్ర రాష్ట్రమును సాధించి ఏ భాష మాట్లాడు వారికా రాష్ట్రము అని "భాషాప్రయుక్త రాష్ట్రము" లేర్పడుటకు తోడ్పడిరి. కనుక ఈ కలియుగమును వాసవీదేవి చూపిన ధర్మమే అనుసరణీయము.

"శ్రీకన్యకా పరమేశ్వరియే కలియుగదైవము"

# శ్రీ వాసవీ దివ్య చరిత్ర పూర్వభాగము

పరమపవిత్రమైన గోదావరీ నదీ తీరమున సాలంకాయన మహర్షియను ఋషిపుంగవుడు నివసించుచుండెను. ఒకనాడు మణిగుప్తుడను వైశ్యోత్తముడు తన బంధు మిత్రులతో జైష్ఠశైలము నుండి బయలుదేరి హిమాలయాది పర్వతములను, గంగానది మొదలు పినాకిని వరకు గల పుణ్యతీర్థములను, మరియు పవిత్ర క్షేత్రములను సేవించి వచ్చి గోదావరీ నదీ స్నానమాచరించి, సమీపమునందు గల సాలంకాయన మహర్షిని దర్శించెను. సాలంకాయనుడు వారిని సగౌరవముగా ఆహ్వానించెను.

అపుడా మణిగుప్తాదులు సాలంకాయనునితో 'ఓ ఋషిసత్తమా' మా వైశ్యుల పూర్వచరిత్రను గూర్చియు, మా వంశమున ఆదిపరాశక్త్యావతారణిగా వెలసిన వాసవి కన్యకాదేవీ చరిత్రను గూర్తియు దయతో వచింపుడని ప్రార్థించిరి. సాలంకాయన మహర్షి మణిగుప్తాది వైశ్య ఋషులకు ఈ క్రింది విధముగా చెప్పనారంభించెను. ఓ వైశ్యోత్తములారా! పూర్వమొకప్పుడు నైమిశారణ్యమున వ్యాసమహర్షి శిష్యుడగు సూతమహామని శౌనకాది మునులకు ఇప్పుడు మీరు నన్నడిగిన విషయములను గూర్చియే చెప్పియుండెను. మరియొకప్పుడు ఆదిశేషభగవానుడు మహాత్యాగమూర్తియగు ధర్మనందనుడను ఒక వైశ్యబాలునకు సృష్టిక్రమమును, వర్ణోత్పత్తి వికాసమును, వైశ్యకులం యొక్క పూర్వ చరిత్రను, ఆదిపరాశక్తి యొక్క అవతార సంబంధమైన వైశ్య చరిత్రను సవిస్తరముగా తెలియజేసెను అని చెప్పుచుండగా మణిగుప్తాదులు కుతూహలయుతలై సాలంకాయనుని గాంచి ముని చంద్రమా! అనంతుడైన ఆదిశేషుని దర్శించి వారి నుండి మహత్తర విషయములను వినగల్గిన వైశ్యబాలుడగు ఆ ధర్మనందనుని చరిత్ర ఏమిటో సవిస్తరముగా తెలుపుడని ప్రార్థించిరి. అప్పుడు సాలంకాయనుడు

వైశ్యపుంగవులారా! పూర్వము ఆర్యావర్తమునందు ప్రతిష్ఠానపురమన పట్టణమన చూడామణియను పేరగల వైశ్యోత్తముడుండెను. అతడు తన ధర్మగుణము వలన ప్రజలచే ధర్మశ్రేష్ఠియని పిలవబడుచుండెను. కాని అతనికి సంతానము లేదన్న కొరతయుండెను. భూమింజయుడను బ్రహ్మణోత్తముని ఆదేశానుసారము ధర్మశ్రేష్ఠియు అతని భార్య ఆర్యకయు శ్రీ మహావిష్ణువు నారాధించిరి. విష్ణుమూర్తి వారి భక్తికి మెచ్చి ఒక కుమారుడు కలుగునట్లు వరమిచ్చెను.

సంవత్సర కాలమునకు ఆ దంపతులకొక కుమారుడు కలిగెను. అతడే ధర్మనందనుడు. ఆ బాలుడు 'చ్యవన' మహర్షి కడ వేదవేదాంగముల నభ్యసించెను. అతడొకదినమున యథావిధిగా పుష్పములు, సమిధలు తెచ్చుటకై వనునకు బోయెను. అచ్చట ధర్మనందనునకొక ఆర్తనాదము వినిపించెను. ఆ ధ్వనిననుసరించి వెదకుచు పోగా ఒక కిరాతుడు అంగీరసుడను బ్రాహ్మణుని బంధించి బాధించుచుండెను. ధర్మనందనుడు ఆ బ్రాహ్మణుని విడువమని కిరాతుని ప్రార్థించెను. ఆ కిరాతుడు ప్రతి సంవత్సరము వింధ్యగిరిలో నెలకొనియున్న 'శక్తికి' వేదము చదివిన వానిని బలియిచ్చుట తన వంశాచారము గాన విడువజాలననగా ధర్మనందనుడు ఆ బ్రాహ్మణునకు బదులు, తనను బలియిమ్మని కోరుచూ అంగీరసుని కట్లు విప్పి తాను బంధితుడయ్యెను. కిరాతుడు ధర్మనందనుని బంధించి ఈడ్చుకొని పోవుచుండగా భద్రుడను మగధ దేశాధిపతి సైన్యసమేతుడై వేటకు వచ్చెను. రాజునకు భయపడిన కిరాతుడు ధర్మనందనుని ఒక పర్వత గుహలో దాచి, ద్వారమునొక బండరాతితో మూసియుంచి "నేను వచ్చు వరకు ఇచ్చటనే యుండుమని" ఆదేశించి ఒక పెద్ద చెట్టుపై దాగియుండెను. రాజు వేటాడి అలసి విశ్రాంతికై ఆ చెట్టు క్రిందనే పరుండెను. చెట్టు కొమ్మల మధ్య దాగియున్న లోకకంటకుడైన కిరాతుని జూచి వానిని వధించి రాజు తన నిజపురమున కేగెను.

ఆ సమయమున శివుని కంఠహారమైన వాసుకియను నాగరాజు పాతాళమనందలి ఆదిశేషుని దర్శించగోరి శివుని అనుమతితో కైలాసము నుండి భూలోకమునక వచ్చి, పాతాళలోకమార్గమైన బిలమును మూసియున్న బండరాయిని తన బుసతో బ్రద్దలు చేసి లోనికేగెను. అక్కడ ధ్యాననిమగ్నుడైన ధర్మనందనుని గాంచి ఆ బాలుని పలుకరించెను. ధర్మనందనుడు జరిగిన వృత్తాంతమును వాసుకికి వినిపించెను. ఆ బాలుని సత్యవ్రతమునకానందించి వానికి కిరాతుని మరణ వృత్తాంతమును నెరిగించి,

తనతో పాతాళమునకు గొంపోయెను. ఆదిశేషునికా బాలుని వృత్తాంతమును నెరిగించి, తనతో పాతాళమునకు గొంపోయెను. ఆదిశేషునికా బాలుని వృత్తాంతమును తెలుపగా సంతసించిన ఆదిశేషుడు, యిష్టము వచ్చిన వరమును కోరుకొనుమని బాలునికి చెప్పెను.

అప్పుడు ధర్మనందనుడు యుగకాలాదుల జ్ఞానమును, సృష్టిక్రమమును, మా వైశ్యుల వంశ చరిత్రను గురించి తెలుపుమని వేడుకొనెను. ఆ బాలుని జ్ఞాన జిజ్ఞాసకానందించిన ఆదిశేషుడు నాయనా! గొప్ప విషయము నడిగితివని మెచ్చుకొని, చరాచర సృష్టిక్రమము, గొప్ప విషయము నడిగితివని మెచ్చుకొని, చరాచర సృష్టిక్రమము, వర్ణోత్పత్తి వికాసము, కలియుగమున జరిగిన ఆ జగన్మాత అవతారగాథ మున్నగు మహాద్భుత విషయములన్నింటిని వివరించి చెప్పి, తుదకు బ్రహ్మజ్ఞానమును ప్రసాదించి సంకల్ప మాత్రమున ఆ ధర్మనందనుని వాని గురుకులమునకు చేర్చెను. ఆ ధర్మనందనుడు ఆశ్రమవాసమును ముగించుకొని తల్లిదండ్రులను జేరి వివాహితుడై ధర్మబద్ధము, ఆదర్శప్రాయమూనైన జీవితమును గడిపి ధన్యుడైనాడు. ఆనాడు ఆది శేషభగవానుడు ఆ ధర్మనందునకు తెలిపిన విషయములను ఇప్పుడు మీకు సంక్షిప్తముగా నేను తెలియజేసెదను. సావధానులై వినుడని ఇట్లు చెప్పసాగెను.

“సర్వం శక్తిమయం జగత్” అని వేదములు తెలిపినవి. విశ్వమాతయు విశ్వరూపిణియునైన ఆ పరాశక్తి జగత్తు యొక్క సృష్టి, స్థితి, లయములను మూడు కార్యములను నిర్వర్తించుటకై చతుర్ముఖ బ్రహ్మ, మహావిష్ణువు, ఈశ్వరుడు అను త్రిమూర్తులన ప్రభవింపజేసినది. ఆ చతుర్ముఖ బ్రహ్మ అపరార్కుడు, ప్రజాపతి, క్రతువు, పులహుడు, పులస్త్యుడు, వశిష్టుడు అను వారిని ఆవిర్భవింపజేసెను, ఆ బ్రహ్మ యొక్క ఎడమ భాగం నుండి స్త్రీలు, కుడి భాగం నుండి పరుషుద్భవించిరి. అంత తాన ప్రభవింపజేసిన ఋషులక ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అధర్వణ వేదములను నాలుగు వేదములను బ్రహ్మ ప్రసాదించెను. ఋగ్వేదము ద్వారా తెలుపబడిన వ్యవసాయము, పశుపాలనము, వాణిజ్యములను ప్రధానకర్మల యందు ప్రవేశించిన వారు వైవ్యవైర్ణమువారుగను, యజుర్వేదము ద్వారా తెలుపబడిన ఆయుధ విద్యల యందు, రక్షణ కర్మల యందు, ప్రవేశించిన వారు క్షత్రియ వర్ణము వారగను, సామవేదం ద్వారా తెలుపబడిన దైవోపాసన, కళోపాసన, జ్ఞానబోధనాది కర్మల యందు ప్రవేశించిన వారు బ్రాహ్మణ వర్ణము వారుగను పై మూడు వర్ణముల వారికి అవసరములగు

సేవలందించు కర్మలయందు ప్రవేశించిన వారు శూద్ర వర్ణము వారుగను ఏర్పడిరి. అంత బ్రహ్మదేవుడు అంగీరసుని బ్రాహ్మణులకు గురువుగను, వశిష్టుని క్షత్రియులకు గురువుగను, అపరార్కుని వైశ్యులకు గురువుగను నియమించెను. అంత నాలుగు వర్ణముల వారును భూతలమునకు చేరి తమ తమ గురువుల ఉపదేశములననుసరించి తమ తమ వంశములను అభివృద్ధి పరచుచూ కాలము గడుపుచుండిరి. వైవ్యవర్ణమునకు నియమకుడైన అపరార్క మహర్షి కృషి, గోరక్షణ, వాణిజ్యములందును యజ్ఞ, దాన, వేదాధ్యయన కర్మలయందు వైశ్యులు ఆరితేరునట్లు వారికి శిక్షణనొసగెను. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులను నాలుగు వర్ణమల వారు ఒకసారి బ్రహ్మ వద్ద తమ తమ వర్ణముల అభివృద్ధి గూర్చి వివరించగా అందలో వైశ్యుల గోత్రాభివృద్ధిని బ్రహ్మకొనియాడి వారికి “శ్రేష్ఠులు” అని బిరదు నొసంగెను. నాటి నుండి వైశ్యులు శ్రేష్ఠులుగా పిలువబడుతూ గౌరవింపబడసాగిరి. యుగములు గడువసాగినవి. కాలక్రమమున ధర్మము క్షీణింపసాగినది. లోక పరిస్థితులను  జూచి విరక్తులైన కొందరు వైశ్యోత్తమలు ఈ లోకమున విడచి ఆనందమయమగు లోకమునకు చేరవలెనని ఆలోచించి గురువగు అపరార్క మహర్షి యొక్క ఉపదేశమునంది శంకరుని గూర్చి తీవ్రమగు తపమాచరించిరి. ఈశ్వరుడు ప్రత్యక్షముకాగా ఆ దేవుని వలన ‘కైలాసవాసమును’ వరముగా పొంది శివ నిజవాసమగు కైలాసమున మహాగిరియను చోట నివసించుచూ ప్రమధ గణములతో చేరి ఈశ్వరుని సేవించుచూ సిద్ధవైశ్యులని పిలువబడసాగిరి. సోమదత్తుడను వైశ్యోత్తముడు వారికి నాయకుడైయుండెను. అతడు పరాశక్తి వరప్రసాదముగా ‘కీర్తికన్యను’ జూచి చిత్రకంఠుడను గంధర్వరాజు మోహించెను. అతడు మన్మథ భస్మం నుండి పట్టిన భండాసురుడను రాక్షసుని అంశతో జన్మించిన దుష్టుడు. వాడు కామపీడితుడై కీర్తికన్యను తనకిచ్చి పెండ్లి చేయుడని వైశ్యులను కోరెను. అధర్మయుతుడగు వాని కోర్కెను వైశ్యులు నిరాకరింపగా కోపించిన వాడై ఆ సిద్ధవైశ్యులను జూచి “మీరు భూలోకమున బట్టి అగ్నిలో బడి మరణింతురుగాక” అని శపించెను. అప్పుడు ఆ వైశ్యులు ఓ దుష్ట గంధర్వా! “నీవును భూలోకమున జన్మించి పరస్త్రీ వ్యామోహ కారణముననే ఘోరమరణమున పొందెదవుగాక”అపి ప్రతి శాపమిచ్చిరి. గంధర్వుడు నిస్తేజితుడై వెడలిపోయెను.

కాలము గడువసాగినది అని చెప్పిన సాలంకాయన మునిని జూచి మునిసత్తమా!

అటుపై ఏమి జరిగినది? కైలాసవాసులగు సిద్ధవైశ్యులు భూలోకమునకు ఎట్లు చేరిరి, దయతో తెలియజేయుడని ప్రార్థించిరి. సాలంకాయనుడు ఇట్లు చెప్ప మొదలిడెను. మణి గుప్తాదులారా! కీర్తి కన్యా ఉదంతము జరిగిన తరవాత తారకాసురుడను రాక్షసుడు మూడు లోకములను జయించి సర్వులను పీడింపసాగెను. భూలోకమున ఆ రాక్షసుని దాటికి భయపడి బ్రాహ్మణులు గౌతమాశ్రమమునందును వైశ్యులు గోబిలమునందును దాగిరి. క్షత్రియులు కొండకోనలనాశ్రయించిరి. భూలోకమున వ్యవసాయ. వ్యాపారాది కర్మలు లేకపోవుటచే దారిద్ర్యము తాండవించు చుండెను. బహుకాలమునకు శివకుమారుడైన కుమారస్వామి తారకాసురుని వధించి లోకములకు శాంతిని చేకూర్చెను. అప్పుడు కైలాసమున జరిగిన విజయోత్సవమునకు అన్ని లోకముల వారు వచ్చి శివపార్వతులకు మరియు కుమారస్వామికి కానుకల నొసగిరి. కాని భూలోకము నుండి ఎట్టి కానుకలును రాలేదు. కారణమును తెలిసికొనగా నారద, కుబేరులు భూలోక దారిద్ర్య పరిస్థితులను గూర్చి శివునికి తెలియపరిచిరి. అంత పరమేశ్వరుడు అంత పరమేశ్వరుడు యోచించి కైలాసమున గల సిద్ధవైశ్యులను భూలోకమునక బోయి లోకకళ్యాణం గావింపుడని ఆజ్ఞాపించెను. ఆ వైశ్యులు కైలాసమును వీడవలసి వచ్చినందులకు మిక్కిలి దుఃఖించుచూ వారి ఇష్టదైవమగు పరాశక్తిని గూర్చి ప్రార్థించిరి. ఆమె సాక్షాత్కరించి వారితో యిట్లనెను. "బిడ్డలారా! మీరు దుఃఖించవలదు. భూలోకమున పవిత్ర గోదావరీ నదీ తీరమున దేవశిల్పియగు "విశ్వకర్మ" మీకొరకై 18 పట్టణములను నిర్మించి యిచ్చును. బ్రహ్మదేవుడు భాస్కరాచార్యుడను పేర జన్మించి మీకు గురువగును. లక్ష్మీనారాయణులు కోనకమలా జనార్ధనులను పేర్లతోను, పార్వతీ పరమేశ్వరులు గౌరీనగరేశ్వరులను పేర్లతోను నేను వింధ్యవాసినియను పేరుతోను అచటి మీ ముఖ్యపట్టణమున అర్చావతారులమై వెలసి ఎల్లప్పుడూ మిమ్ములను కాపాడుచుండెదము" అని ఓదార్చి సిద్ధ వైశ్యులను భూలోకమునకు పంపెను. ఆ వైశ్యులు అయోనిసంభవులుగా భూతలమును చేరుటకు వరమునొందిరి. కైలాసము నుండి బయలుదేరి గోగర్భమను ప్రదేశమున కొంతకాలముండి, అటుపై గోకర్ణ ప్రదేశము ద్వారా హిమాలయ పాదభూమికి దిగి ప్రయాణము సాగించిరి. గోబిలమునకు చేరి, అచ్చట నిస్తేజితులై యుండిన వైశ్యులను బయటకు తీసుకుని వచ్చిరి. ఇట్లు బయటకు వచ్చిన పూర్వపు వైశ్యులు సిద్ధవైశ్యుల నుండి సహాయ సంపదలను పొంది, వారి వారి పూర్వప్రదేశములను

సుభిక్షములుగా చేయుటకై ఆయా ప్రాంతములకు వెడలిపోయిరి. కొందరు సిద్ధవైశ్యులననుసరించిరి. వీరందరునూ పలుతావులలో మజిలీలు చేయుచూ ఆంధ్రదేశమందలి పావన గోదావరి నదీ యొక్క సప్తశాఖలలో ఒకటగు గౌతమీ నదీ తీరమునకు చేరి అచ్చట బ్రహ్మకుండమను మహిమాన్విత ప్రదేశమును చూచిరి. బ్రహ్మదేవుని ఆజ్ఞచే దేవశిల్పియగు విశ్వకర్మ ఆ వైశ్యుల కొరకై గోదావరీ శాఖల తీర భూములలో జ్యేష్ఠశైలము (పెనుగొండ), నిరవద్యకము, ఏలాపురము, వీరనారాయణము, విశాలము, శివపురము, ఆసంటము, నరసము, ధనదపురము, ధర్మవరము, జగన్నాథము, కళింగ పట్టణము, పాంచాలపురము, పాలకుండము, త్రిగుణ పట్టణము, భీమపట్టణము, ఘంటసాలము, పీఠికాపురములను 18 పట్టణములను నిర్మించి యిచ్చెను. బ్రహ్మాంశ సంభూతుడగు భాస్కరాచార్యుడు ఆ సిద్ధవైశ్యులకు గురువయ్యెను. పైన తెలిపిన పదునెనిమిది పట్టణములతో వైశ్య సామ్రాజ్యము ఏర్పడెను. పడమర గోదావరి శాఖయగు గోస్తనీనదీ, తూర్పున గోదావరి, శాఖయగు గౌతమీనదీ, ఉత్తరమున గోదావరి యొక్క మరియొక శాఖయగు వశిష్ఠగంగ, దక్షిణమున అంతర్వేదియను సముద్రము ఎల్లలుగా నిర్మించబడిన జ్యేష్ఠశైలమను (పెనుగొండ) పట్టణమును రాజధానిగా చేసుకొనిరి. కైలాసమున వైశ్యులకు మాట యిచ్చిన ప్రకారము లక్ష్మీనారాయణులు వెలసిరి. కాలక్రమమున పలువురు వైశ్యరాజన్యులు ఆ రాజ్యమును పాలించిరి. కొంతకాలమునకు కల్హార ప్రభువు అను వాని కుమారుడు, కుసుమశ్రేష్ఠి పెనుగొండకు రాజయ్యెను. ఆ కాలమున వేంగీ సామ్రాజ్యమునకు విష్ణువర్ధనుడను చక్రవర్తి పాలకుడైయుండెను. పెనుగొండ రాజ్యము వేంగీ సామ్రాజ్యమునకు సామంత రాజ్యముగా నుండెను.

పోయిన ధనమును, ఆరోగ్యమును, రాజ్యమును, తుదకు ప్రాణమునైననూ తిరిగిపొందగలము. కాని "గడిచిపోయిన కాలము" ను తిరిగి తెచ్చుట" అనునది సాధ్యము కానిది.

## వాసవీదేవీ దివ్యకథ

పెనుగొండ ప్రభువగు కుసుమశ్రేష్ఠి ప్రజలను కన్నబిడ్డలవలె పరిపాలించుచుండెను. అతని భార్య పేరు కుసుమాంబ. ఆ దంపతులకు చాలా కాలము వరకు సంతానము కలుగలేదు. సకల సంపదలున్ననూ రాజ్యమును పాలించు రాజైనను సంతానము లేనిచో సంతోషము లేదని 'అపుత్రస్యగతిర్నాస్తి'యని ఆ దంపతులు చింతించుచుండిరి. వారి దుఃఖమును చూడజాలక కులగురువగు భాస్కరాచార్యుడు కుసుమశ్రేష్ఠి కుసుమాంబలచే పుత్రకామేష్ఠియను యాగము చేయించెను. వారికి పరాశక్తి ప్రత్యక్షమై ఒక పాయస పాత్ర నొసంగెను. కుసుమాంబ ఆ పాయసమును అత్యంత భక్తి శ్రద్ధలతో అందుకొని పరమభక్తితో భుజించెను.

ఒకనాటి రాత్రి కుసుమాంబకు తాను నిత్యము పూజించుచున్న వింధ్యవాసిని నగరేశ్వరుల నుండి వెలువడిన రెండు జ్యోతులు తనగర్భమున ప్రవేశించినట్లు కలగనినది. తదుపరి కొంతకాలమునకు గర్భవతియైనది. ఆ రాజదంపతులు పురజనులు ఆనందమునొందిరి. కుసుమాంబకు 5వ నెలలో అత్యంత వైభవముగా శ్రీమంతమును జరిపిరి. రాజవైద్యులు గర్భవతియైన కుసుమాంబ ఆరోగ్యమును క్రమము తప్పక పరిశీలించుచూ, తగిన జాగ్రత్తలు తీసుకొనుచూ చక్కని సూచనలిచ్చుచూ, గర్భవతులు పాటించవలసిన విధి విధానములను, అత్యంత శ్రద్ధాభక్తులతో గమనించుచుండిరి.

కుసుమాంబ కుసుమ శ్రేష్ఠులు తాము సంతానవంతులగు భాగ్యము పొందుచున్నందులకు మహదానందబరితులైరి. ఏకాంత మందిరమున జేరినప్పుడు కుసుమశ్రేష్ఠి కుసుమాంబ యొక్క కోరికలనడిగి తెలుసుకొని, వాటిని తీర్చుచుండెను.

కుసుమాంబకు నవమాసములు నిండెను. వైశాఖశుద్ధ దశమీ శుక్రవారం పునర్వసు నక్షత్రయుక్త శుభదినమున కుసుమాంబ ఇరువు కవలలను ప్రసవించెను. మొదటి సంతానం ఆడబ్డి. రెండవ సంతానము మగబిడ్డ. ఆ రాజ దంపతుల ఆనందమునకు హద్దులు లేకుండెను. 11వ దినము ఆడబిడ్డను ఆదికన్యయగు పరాశక్తి వరప్రసాదిగా తలంచి ఆమె పేర్లను గమనించి ఆ బాలకు 'వాసవి' కన్యకయనియు, మగబిడ్డకు విరూపాక్షుడు అని నామకరణముగావించి అల్లారుముద్దుగా పెంచుకొనుచుండిరి. పెనుగొండ పట్టణవాసులైన ప్రజలందరూ తమ రాజునకు సంతానము లేదన్న కొరత తీరినందులకు ఆనందపరవశులైరి. ఆ రాజదంపతులు తన రాజ్యములోని ప్రజలకు

అన్నదానము, వస్త్రదానము చేసిరి. తమ పరిచారికలకు, సైన్యపరివారము మొదలగు వారికి వారి వారి హోదాలకు తగినట్లు బహుమతులనందించి మహదానందభరితులైరి.

అస్థానజ్యోతిష్కులు ఆ చిన్నారుల జాతకచక్రములను పరిశీలించిరి. వాసవీ గ్రహస్థితి వారిని ఆశ్చర్యచకితులను గావించినది. అన్ని గ్రహములు ఉచ్ఛస్థితి యందున్న మహర్జాతకురాలని నిర్ధారించిరి. ఈ శిశువును గన్న తల్లిదండ్రులకు పునర్జన్మ యుండదనియు వారికి మోక్షప్రాప్తి కల్గించి తమ వంశమునకు, దేశమునకు కీర్తి కల్గించగల లక్షణములతో ఆ బిడ్డ జాతకము కలిగి శుభప్రదముగా నున్నదనీ తెలిపిరి. విరూపాక్షుడు ధైర్యసాహసములు గల వీరుడగుననియు, సకల విద్యాపారంగతుడై రాజనీతి పరుడై ప్రజారంజకుడగుననియు, జాతక చక్రమును పరిశీలించి తెల్పిరి. ఆనంద పరవశులైన తల్లిదండ్రులు రత్నాల హారాలతో, పసిడి వరహాలతో జ్యోతిష్కులను సత్కరించి సంతోషపరచిరి.

బిడ్డలిద్దరునూ 6 నెలల ప్రాయమువారైరి. వారికి శాస్త్రీయముగా అన్నప్రాశము చేయబడెను. క్రమముగా పెరిగి తప్పటడుగులు వేయుచూ బుడిబుడి నడకలు నడువసాగిరి.

## వాసవీ లీలలు

ఒకనాడు కుసుమాంబ వాసవితో ముద్దులాడుచూ అన్నము తినిపించు సమయమున, వాసవి మారాము చేయసాగినది. గద్దించి నోరు తెరువమనగా బాలవాసవి నోరు తెరిచెను. అలనాడు బాలక్రిష్ణుడు నోరు తెరిచి మన్నుతినలేదని చూపినప్పుడు, ఆ నోటిలో యశోద చూచినట్లు వాసవి నోటిలో భూమ్యాకాశములు, దశావతారములు, కామధేనువు, కల్పవృక్షము, సమస్త చరాచర జీవరాజులు సృష్టి క్రమమంతయూ కుసుమాంబ వాసవి నోటి యందు చూచి ఆశ్చర్యచకితురాలైనది. ఈ విషయమును కుసుమశ్రేష్ఠికి, భాస్కరాచార్యుల వారికి విశదపరచగా, 'వాసవి' సామాన్యురాలు కాదని కారణజన్మురాలై యుండవచ్చునని ఆ బాలిక జననము వలన మీకు మోక్షప్రాప్తి కల్గునని భాస్కరాచార్యులు వివరించి వారినూరడించిరి.

మరొకసారి నవరాత్రుల సందర్భముగా కుసుమాంబ పరాశక్తినర్చించుటకు దేవీపీఠమును సిద్ధము చేసి స్వర్ణప్రతిమను ఉంచబోగా 5 ఏండ్ల వయస్సున్న వాసవి ఆ పీఠముపై కూర్చొని యుండుట చూచి దంపతులిరువురూ అపచారము జరిగినదని

వాసవిని ఆ పీఠముపై నుండి క్రిందకు దింపబోయిరి. వారికి బాలవాసవి మహాలక్ష్మిగా, సరస్వతిగా, గాయత్రిగా, చండికగా, దుర్గగా, శ్రీకృష్ణుడుగా, రాముడుగా, యోగమాయగా, మహిషాసురమర్ధనిగా నవవిధ రూపములతో దర్శనమిచ్చినది. వారినావరించిన మాయతొలగిన తర్వాత రాజదంపతుల, పరివారము భాస్కరాచార్యులు మున్నగు వారికి తిరిగి బాలవాసవిగా దర్శనమిచ్చి పీఠము నుండి వాసవీబాల దిగివచ్చినది. వాసవీ సామాన్యురాలు కాదనియు ఆదిపరాశక్తి తన ప్రధాన రూపములనన్నింటిని బాలవాసవిలో చూపినదనియు గ్రహించి, చూచిన వారెల్లరునూ తమ జన్మ సార్ధకమైనదని, ధన్యజీవుల మైనామని ఆనందించిరి.

తన బాల్యమునందే దివ్యలీలలను చూపిన వాసవియున్నచో ఆ దేశవాసులందరికి భక్తి భావములేర్పడినవి. ప్రజలు ఆమె లీలలను చిత్రవిచిత్రములుగా చెప్పుకొనసాగిరి.

## గురుకుల విద్యాభ్యాసము

వాసవీ విరుపాక్షులను వారి 8వ ఏట గురుకులమునకు పంపగా వారు "ఏకసంథగ్రాహులై" సకల విద్యలయందారితేరిన వారైరి. విరూపాక్షుడు సమస్త రాజోచిత విద్యలందును విలువిద్య, ఖడ్గ విద్యలందు అప్రతిహత శక్తి సామర్థ్యములను గడించెను. వాసవి సంగీతము మొదలగు లలితకళలయందును, ఆధ్యాత్మిక విద్యలయందును, సాటిలేని మేటి విదుషీమణియై అపర సరస్వతిగా కీర్తి గడించినది. సత్యము, శాంతము, కరుణ, అహింస త్యాగము పంచప్రాణములై జీవించవలెనను నమ్మకము గలదైనది.

"మానవసేవయే మాధవసేవ" యన్న లక్ష్యము గలదైన వాసవి దీనులను, దుఃఖితులను సేవించుచుండెను. ఆమె అహర్నిశలు ఆదిపరాశక్తి నారాధించుచూ తన హస్తస్పర్శచే వ్యాధిగ్రస్తులకు రోగములను పశమింపజేయుచుండెను. వికలాంగుల వికలత్వమును పోగొట్టుచుండెను. గ్రుడ్డివారికి తన హస్త స్పర్శ వలన చూపును ప్రసాదించుచూ బాధితుల బాధలను పొగొట్టుచూ రాజకుమార్తెయై యుండియు సాధారణ స్త్రీ వలె మసలుకొనుచుండెను. ఆయమ్మ నిత్యము ప్రజల ఆరోగ్యమునకై కృషి చేయుచూ లౌకిక విషయముల యందు ఆసక్తి చూపక, ఇటు ప్రజాసేవ అటు ఆదిపరాశక్తి సేవలతో జీవితము ధన్యముగావించుకొనుచుండెను. అహింసా సిద్ధాంతమును ప్రచారము చేయుచూ వివాహేచ్ఛలేక బ్రహ్మచారిణిగా నుండ నిశ్చయించుకొని "ఆదర్శగౌరవబాలిక" యని ప్రసిద్ధి బొందెను.

ప్రజలు అహింసా సిద్ధాంతమును మనసావాచా ఆచరించునట్లు చేయుచూ అంధకారబంధురమైన ఈ జగత్తు నందలి, మానవ కోటిని తరింపజేయవలెనన్న వజ్రసంకల్పముతో దివ్యగుణాన్వితయై వెలుగొందుచూ ప్రజలందరి ఆదరాభిమానములను చూరగొనెను. విరూపాక్షుడు సైన్యాధ్యక్షుడై తండ్రికి రాజ్యపాలనయందు చేదోడుగా నుండి అసమానశూరుడుగా పేరుగాంచెను.

ఆ కాలమున వేంగీ సామ్రాజ్యమును పరిపాలించుచుండిన విష్ణువర్ధనుడను చక్రవర్తి దిగ్విజయయాత్రను పూర్తిచేసుకుని, ఓడిపోయిన రాజుల నుండి కప్పముల పేర అనేక రత్నరాసులను తీసుకొని, తిరుగు ప్రయాణమున పెనుగొండ మీదుగా వెళ్ళుచుండెను.

చక్రవర్తి ఆగమనవార్త తెలిసిన కుసుమశ్రేష్ఠి, తన పట్టణమును చక్కగా అంలకరింపజేసి, చక్రవర్తికి వారి పరివారమునకు తగు విడిది, భోజనాది సౌకర్యములను ఏర్పాటు చేయుటకు మంత్రులను ఆదేశించెను.

సార్వభౌముని, పట్టణ ప్రవేశమునకు ఎదురేగి సాదరముగా, సగౌరవముగా, మేళతాళములతో ఆహ్వానించి సుందరభవనమున విడిది చేయించిరి. అచ్చట నృత్యగీతములతో చక్కని సంగీత వాయిద్యములతో ప్రభువును ఆనందింపజేసిరి. వైశ్యుల వైభవమునకు రాజు ఆశ్చర్యపడెను. విష్ణువర్ధన ప్రభువు, మంత్రులు, కుసుమార్యులు, వైశ్య అమాత్యశేఖరులు ఉచితాసముల కొలువుదీరి విజయ యాత్రావిశేషములను ముచ్చటించుకొనుచుండిరి.

విష్ణువర్ధన చక్రవర్తి విడిది మందిర సౌందర్యమును, పట్టణవీదులలోని ఆకాశహర్మ్యములను, భోగభాగ్యములను గణతంత్ర విధానమున, ప్రజారంకంగా పాలించుచూ ప్రజల ఆదరాభిమానములను చూరగొన్న కుసుమశ్రేష్ఠి వైభవమును చూచి అచ్చెరువొందెను. కుసుమశ్రేష్ఠి ఒసగిన ఆతిథ్యమునకు సగౌరవముగా ఆహ్వానించిన తీరునకు లోలోన మురిసిపోవుచు ఆనందించుచుండెను. ఆ సమయమున సౌందర్యరాశియైన వాసవి కన్యక సర్వాలంకార భూషితయై మంగళ వాద్యములుతోను, చెలికత్తెలతోను, రాచమర్యాదలతోను ఆదిపరాశక్తి పూజకై ఆలయమునకు వెళ్ళుచుండెను. ఆ వాద్యములు వినిపించువైపునకు విడిది సౌధమునన్నున్న విష్ణువర్ధనుడు వెళ్ళి, చుక్కల మధ్యనున్న చంద్రబింబమువలె ప్రకాశించుచూ ముగ్ధమోహన రూపముతో జగన్మోహిని వలెనున్న వాసవిని చూచెను.

వాసవి సౌందర్యమునకు ముగ్ధుడైన విష్ణువర్ధనుడు ఆమె యెవరు? ఎచటికేగుచున్నది? అని విచారించగా, వైశ్య అమాత్యుడైన ధనధార్యుడు ఆమె కసుమశ్రేష్ఠి ముద్దుల కుమార్తె వాసవియని, ఆదిపరాశక్తి వరప్రసాదినియని నుడివెను.

వాసవి అందచందములను చూచిన తరువాత యితర విషయములను ముచ్చటించుటకు మక్కువ లేక చక్రవర్తి సమావేశములను చాలించెను. సమావేశంలోని వారు తమ తమ నిలయములకు పోయిరి.

వాసవి రూపలావణ్యములను గాంచిన విష్ణువర్ధన చక్రవర్తి మనస్సు మనస్సులో లేకపోయెను. అతడు పరిపరివిధములైన కోరికలతో విరహతాపమును భరించలేక తన అమాత్యుని వెంట బెట్టుకొని రమ్మని భటునిపంపెను. సార్వభౌముని భటుడు విజయసింహునకు ప్రభువు యొక్క ఆజ్ఞను విన్నవించి తోడుకొనివచ్చెను.

ఎంతటి రాచకార్యమోననుకొని వచ్చిన అమాత్యులతో రాజు వాసవిని తాను వివాహమాడ నిశ్చయించుకున్నాననియూ, వెంటనే వెళ్ళి కుసుమ శ్రేష్ఠికి తెలిపి వివాహమునకేర్పాటు చేయుడనియు చెప్పెను.

చక్రవర్తి కోరికను విన్న విజయసింహుడు ఆశ్చర్యచకితుడై, మహాప్రభూ! తమరు ఈ వయసులో ఈ కోరిక కోరతగునా? వివాహము కావలసిన కుమారుడు రాజేంద్రుడుండగా తమకిప్పుడు వివాహమా? తమ పట్టమహిషి విమలాదేవి విలవిలలాడదా? యని నీతివాక్యములు చెప్పుచుండగా, విననొల్లని చక్రవర్తి, కుపితుడై ఇది ప్రభువాజ్ఞ మంత్రివర్యులు అధిక ప్రసంగములు మాని కార్యమును నెరవేర్చవలెనని శాసించెను.

విజయసింహుడు చేయునదిలేక కుసుమశ్రేష్ఠి మంత్రియైన ధనదార్యుని యింటికేగి, ఇంద్రసముడైన విష్ణువర్ధన మహాచక్రవర్తి, కుబేరసముడైన కుసుమశ్రేష్ఠి కుమార్తెయగు వాసవిని వివాహము చేసికొన కోరుచున్నాడనియు, వియ్యమందుకొనుడనియు, కుసుమశ్రేష్ఠికి తెలిపి తగు ఏర్పాట్లు చేయమనెను.

అంత ధనధార్యుడు యిదేమి విడ్డూరము. వర్ణాంతర వివాహము వైశ్యులెట్లు అంగీకరించగలరు. అదియునుగాక వాసవి వింధ్యవాసినీ పూజకై నియమించబడిన 'గౌరవబాలిక'! గౌరవబాలికకు వివాహము నిషేధము. ఇందులకు మారాజు

ఎంతమాత్రము అంగీకరించడు అని తెలిపి, సార్వభౌములిట్టి కోరికను విరమించుకొనవలెననియు, వారి యెడల వైశ్యులకు గల గౌరవమును భంగపరచుకొనుట మంచిది గాదనియు, సవినయముగా చెప్పి మంత్రిని సమాధానపరచి పంపెను. విజయసింహుడు ధనధార్యుని ధర్మసమ్మతమైన విషయములను సార్వభౌములకు విన్నవించినంతనే, అతడు తోకతొక్కిన త్రాచుపాము వలె కుపితుడై ధనధార్యుని పిలువనంపెను.

ధనధార్యుడు రాగానే విష్ణువర్ధనుడు "ఓ వైశోత్తమా! నేను వాసవిని వివాహమాడ నిశ్చయించితిని. ధర్మవిరుద్ధము, వర్ణాంతరమని పేచీలు పెట్టక, నా కోరిక మన్నింపుడని కుసుమశ్రేష్ఠియగు మీ రాజును ప్రార్థించుచున్నాను. నా కోరిక మన్నించమని కుసుమశ్రేష్ఠికి నా మాటగా తెల్పి, అంగీకారముతో రమ్మని" చెప్పెను.

ధనధార్యుడు వినయముగా, మహాప్రభూ! ఇది ఒక కుసుమశ్రేష్ఠికి సంబంధించినది మాత్రమే కాదు. కులమంతటికిని సంబంధించిన ఆచార విషయము. అందుచే 18 పట్టణముల వైశ్యులతో సంప్రదించి నిర్ణయించవలసిన విషయము. కొంత గడువు కావలెననెను.

చక్రవర్తి సమ్మతించి పెనుగొండను కాపలాకాయుటకై కొంత సైన్యమును, విక్రమసేనుడను దండనాధుని నియమించి, నెలరోజుల గడువులోగా వాసవినిచ్చి వివాహము చేయ ముహూర్తము నిశ్చయించి తెలుపవలెననియూ, లేనిచో సర్వసైన్యముతో వచ్చి సర్వులను నాశనమొనర్చి 'వాసవి'ని బలవంతముగా గొనిపోయి రాక్షస విధానమున వివాహము చేసుకొందుననియూ హెచ్చరించి మిగిలిన సైన్యముతో తన రాజధానికి వెడలిపోయెను.

అట్లు విష్ణువర్ధన చక్రవర్తి తన రాజధానికి వెడలిపోయిన తర్వాత కుసుమశ్రేష్ఠియు అమాత్యులగు ధనధార్యుడును, కులగురువగు భాస్కరాచార్యులవారును సమావేశమై వైశ్యులందరి అభిప్రాయములను తెలుసుకొనుట మంచిదని నిర్ణయించి, 18 పట్టణముల వైశ్యులకు విష్ణువర్ధన చక్రవర్తి కోరికను గూర్చి ఆ వర్ణసంకరణమగు విషయమును గూర్చి, చర్చించుటకు స్వయముగా హాజరు కావలసినదిగా దూతల ద్వారా వర్తమానమును పంపిరి.

నగరేశ్వరస్వామి ఆలయ ప్రాంగణమున సభావేదిక నేర్పరిచిరి. 18 పట్టణమందలి 714 గోత్రజులైన వైశ్య ప్రముఖులు ప్రతినిధులగా రాగా కుసుమ శ్రేష్ఠి ఎదురేగి వారిని సగౌరవముగా ఆహ్వానించి సభాస్థలికి గొనివచ్చిరి.

పెనుగొండలోని బాలనగరులు "ధర్మము వర్ధిల్లవలెను, దుర్మార్గము నశించవలెను. వాసవిని రక్షించుకొనవలెను. వర్ణాంతర వివాహము పరాశర స్మృతికి విరుద్ధము. 'గౌరవబాలిక'కు వివాహము తగదు. విష్ణువర్ధనుని అంతం చేయుదుము" అను నినాదముతో కేకలు వేసి సభను దద్ధరిల్లజేసిరి.

కుసుమార్యుడు, భాస్కరాచార్యుడు, ధనధార్యుడు వేదికనలంకరించిరి.

సభావేదిక నుండి కుసుమశ్రేష్ఠి సభకు నమస్కరించి, ఇట్లు పల్కెను.

**వైశ్యోత్తములారా!**

"రాజమహేంద్రవరపు చక్రవర్తియైన విష్ణువర్ధన రాజు తన విజయయాత్రను ముగించుకుని పెనుగొండ మీదుగా నిజపురంబునకు జనుచుండ వారిని ఆహ్వానించి గౌరవ మర్యాదలను గావించితిని. అతడును వైశ్యుల వైభవమునకు, పాలనా విధానమునకు అచ్చెరువొందెను.

ఆ సమయమున 'ఆదిపరాశక్తి' పూజకు మంగళవాద్యములతో వెళ్ళుచున్న నా కుమార్తె 'వాసవి'ని చక్రవర్తి చూచుట తటస్థించినది. చూచినది మొదలు ఆమెను గురించి విచారించి వివాహమాడ గోరి, తన మంత్రి ద్వారా వాసవిని తనకిచ్చి వివాహము చేయమని వర్తమానము పంపెను. మన ధనధార్యామాత్యుడు అది వర్ణాంతరమనీ, వాసవి గౌరవబాలికయనీ వివాహమునకు సమ్మతించరనీ తెలుపగా, మంత్రి విజయసింహుడు విష్ణువర్ధన సార్వభౌమునకు ఆ విషయములను వివరించెను. అంత నాతడు కుపితుడై మన అమాత్యులను పిలిపించుకొని 30 దినములు వ్యవధినిచ్చి ఈలోగా మన అంగీకారమును తెలుపనిచో సైన్యసమేతుడై వచ్చి యుద్ధమొనరించి వాసవిని గొంపోవుదునని చెప్పి విక్రమకేసరి నాయకత్వమున కొంత సైన్యమును కాపుంచి వెడలెను" అని జరిగిన విషయములను సవిస్తరముగా దెలిపి, ఈ సమస్యను గూర్చి చక్కగా యోచించి పరిష్కారమును, కర్తవ్యమున నిర్ణయింపుదని కోరెను. అప్పుడు 18 పట్టణవాసులలో కొందరు రాజునకు కన్యనివ్వరాదనీ, స్వకుల ధర్మమునకు

విరుద్ధముగా నడువజాలమనిరి. మరికొందరు రాజునకు కన్యనిచ్చి వివాహము చేసిన వైశ్యజాతికి మిక్కిలి మేలు జరుగుననియు, రాజుతో వియ్యమందుట గర్వకారణమనియూ, అంగీకరించని పక్షమున బలవంతుడగు రాజుతో విరోధము, అనేక అనర్థములకు దారితీయుననియు పలికిరి. ఇట్లు వారు రెండు అభిప్రాయములు కలవారైరి.

అప్పుడు భాస్కరాచార్యులు లేచి సభాసదులారా! మన 'వాసవి' సామాన్య కన్యకాదు. 'గౌరవబాలిక'. నిరంతరము నివృత్తి మార్గమున సంచరించు పరాశక్తి భక్తురాలు, ఇట్టి కన్యకు వివాహము చేయతగదన్న కట్టుబాటు, మనకు కలదని వివరించెను.

ఈ మాటలు విన్న తిప్పయ్యశ్రేష్ఠి మొదలగు వైశ్యులు ఈ కట్టుబాట్లు మనమేర్పరచు కున్నవేగదా! పరిస్థితులను బట్టి మార్పు చేసుకున్నా తప్పుగాదనీ, ప్రమాదము రాదనీ, రాజు కోర్కెనంగీకరించక పోయినచో ప్రమాదము రాగలదనీ నుడివిరి.

పెనుగొండ సర్వసైన్యాధ్యక్షుడైన విరూపాక్షుడు లేచి కాముకుడు, దురాశాపరుడు, హింసాప్రియుడు, అధర్మపరుడైన చక్రవర్తికి కన్యనిచ్చుట మాబాలనగర సంఘమున కిష్టము లేదని, ఈ వివాహము ఎట్టి పరిస్థితులలోను జరుగుటకు సమ్మతించమని నొక్కివక్కాణించెను.

అనంతరం 612 గోత్రజులలో ముఖ్యుడైన తిప్పయ్యశ్రేష్ఠి లేచి వివాహము వ్యక్తిగత విషయము. కావున వాసవిని సభకు పిలిపించి ఆమె అభిప్రాయము నెరిగి, తదుపరి నిర్ణయించుట సమంజసముగా నుండునని, వాసవిని పిలిపించుడని సూచించెను. ఆ సూచన మేరకు కుసుమశ్రేష్ఠి కబురు పంపిన వెంటనే 'వాసవి' వచ్చి సభకు నమస్కరించి తండ్రికి, భాస్కరాచార్యులకు నమస్కరించి, తండ్రి ప్రక్కన ఆశీనురాలయ్యెను. వాసవి రాకతో సభ నిశ్శబ్ధమయ్యెను.

భాస్కరాచార్యుడు లేచి విష్ణువర్ధన రాజు పెనుగొండ నుండి వెడలినది మొదలు సభలో జరిగిన చర్చ వరకు 'వాసవి'కి వివరించెను.

అప్పుడు తిప్పయ్యశ్రేష్ఠి లేచి, ఓ రాజకుమారీ! నీవు మిక్కిలి వివేకవంతురాలవు. అహింసా సిద్ధాంతమును మన రాజ్యమున ప్రచారము చేసినదానవు. చక్రవర్తిని వివాహమాడి, రానున్న ప్రమాదము నాపుటయు, సామ్రాజ్యమునకు పట్టమహిషి వగుటయు, మా అభిప్రాయముగానున్నది. చక్కగా యోచించి నీ నిర్ణయమును వెల్లడింపుమని కోరెను.

వాసవికన్య లేచి దైవస్వరూపులైన తండ్రులారా! ప్రియ సోదరులారా!

వివాహము వ్యక్తిగత విషయము త వ్యక్తి స్వాతంత్ర్యమును హరించుట, శాసించుట ఎంతమాత్రము వాంఛనీయముగాదు. నా హృదయము పరాంబికా పాదార్చనకు సమర్పితమైనది. బాధితులు, బలహీనులునగు పేదల సేవకు అంకితమై వివాహేచ్ఛ లేకుండా బ్రహ్మచారిణిగా నుండుటకు నిర్ణయించుకున్న నన్ను, రాజు వాంఛించుటయూ, మీరు వివాహము చేసుకొనమని నన్ను కోరుటయూ, రెండునూ సబబుగా లేవని తెలిపి కూర్చుండెను.

612 గోత్రీకులు వాసవి వాక్కులు విని ఆమె నిర్ణయము, కులమంతటికి వినాశముగావించుననియు, బలిమినిచేకొని పోయి వివాహమాడగల చక్రవర్తి నెవ్వడాపగలడని చెప్పిరి.

అదివిన్న విరూపాక్షుడు కోడెత్రాచువలే లేచి, వైశ్యులు భీరువులని తలంచవలదనియు, మదాంధుడైన చక్రవర్తి దండెత్తి వచ్చిన తిరిగిపోజాలడనియు, అప్రతిహత ఖడ్గధారలతో వైరివీరుల తలలు తెగనరికెదమనియు ఆవేశపూరితుడై ప్రకటించెను.

అంతట వాసవీకన్యక లేచి ఈర్ష్య, ద్వేషములు భయంకర యుద్ధములు, రక్తదాహము, సమస్యకు పరిష్కారములు కావనియు, యుద్ధోన్మాదులు తమ ఒక్కరి స్వార్థమునకు ఎందరినో బలిగొనుచున్నారనియు, శాంతికాముకులమైన మనము యుద్ధము చేసి అనేకుల మరణమునకు కారకులము కారాదనియు మీరందరూ శాంతించవలసినదనియు గంభీర వచనములు పలికెను.

మరి ఈ సమస్యకు పరిష్కారమేమిటని కుసుమశ్రేష్ఠి ప్రశ్నించెను.

శాంతము, అహింస, త్యాగము అనువానితో ఎంతటి క్రూరులనైనను జయింపవచ్చును. నావక్కతె కారణంగా అందరూ బలికానవసరము లేదనీ, అధర్మమునణచి ధర్మమును ప్రతిష్ఠించుటకు, అహింసాయుత 'సత్యాగ్రహమే' చక్కని మార్గమని పలికి చక్రవర్తి దుష్టవాంఛకు నిరసనగా నేను అగ్ని ప్రవేశము గావించెదనని ప్రకటించెను.

అంతటితో సమస్య ఆగదుకదా! అనంతమైన తన సైన్యముతో రాజు మనపైకి దండెత్తి రాగలడని 612. గోత్రీకులు భయభ్రాంతులై భీతిల్లిరి.

అంతటి వాసవీకన్య ఓ వైశ్య ప్రముఖులారా! వైశ్యులు ఆత్మరక్షణ గావించుకొనలేని అసమర్థులూ, పిరికివారూ కారు. యీ ఆదర్శమార్గము బలవంతులైన త్యాగధనులైన వారే పాటించగలరు గాని, బలహీనులకు సాధ్యముకాదు. అధర్మపరుడైన రాజు ఈ వార్త విన్నంతనే తలవేయి ముక్కలై మరణించగలడనెను.

అంత కుసుమశ్రేష్ఠి వ్యక్తి స్వాతంత్ర్యమును రక్షించుకొనుటకు, నిరంకుశత్వమును నిరసించుటకును, అధర్మమును అంతమొందించుటకు నేనుగూడ సతీసమేతుడనై ఆత్మత్యాగము చేయుదునని ప్రకటించెను. ఆ మాటలు విన్న 102 గోత్రీకులు కులధర్మ రక్షణకు వాసవితోపాటు మేము కూడా ఆత్మార్పణము గావించెదమని ప్రకటించిరి.

102 గోత్రజులు ఆత్మార్పణగావించిననూ విష్ణువర్ధనుడు తమపై దండెత్తి వచ్చి వంశనాశముగావించునని భయపడి "బతికియుండిన సుఖముల బడయవచ్చు" నని 612 గోత్రజులు భయపడుచు రాక్షస విధ్వంసమునకు 'సీత', కౌరవవంశక్షయమునకు 'ద్రౌపది' వలె, వైశ్యవంశనాశనమునకు 'వాసవి' జన్మించినదని తలపోయుచూ, మరెచ్చటికైననూ పోయి హాయిగా జీవించతగునని 18 పట్టణములను విడచి నలుదిక్కులకు పాటిపోయిరి.

విష్ణువర్ధనునిచే కాపుగా నియమించబడిన సైన్యము వైశ్యుల నిర్ణయమును 102 గోత్రీకుల అహింసా వాదమును, ఆత్మార్పణ త్యాగమును గమనించి తమరాజుగారి దుష్ట కోరికను నిరసించి, వైశ్యుల పక్షము నిలచి పోరాడుటకు సిద్ధమైరి.

612 గోత్రజులు ప్రాణభీతిచే పారిపోగా మిగిలిన 102 గోత్రీకులు అగ్నిగుండ ప్రవేశమునకు కంకణములను ధరించగోరిరి.

## కంకణ ధారణ

అగ్నిగుండ ప్రవేశము చేయగోరువైశ్యులు ముందుకు వచ్చి వీరకంకణములను ధరించవలసినదిగా భాస్కరాచార్యులు ఆహ్వానించెను.

వెంటనే గణపకుల గోత్రీకుడైన శ్రీ లాభార్యుడను మారుపేరుగల నాగఖ్యశ్రేష్ఠి ముందుకు వచ్చి తనకు ముందుగా కంకణధారణ చేయుడని కోరెను. అంతసభయందున్న వారు నీవు యువకుడవు. ఈ మధ్యనే వివాహమైనవాడవు, నీగోత్రము నిలుపగల సంతానము లేనివాడవు గనుక నీవు గుండప్రవేశము చేయవలదని వారించిరి.

నాగాఖ్య శ్రేష్ఠి 102 గోత్రీకులందరిది ఒకే నిర్ణయమనియూ, ఇచ్చట బాలురు-వృద్ధులు, ఆరోగ్యవంతులు -అనారోగ్యవంతులూ, సంతానముగల వారు - సంతానములేనివారు అనుతేడాలను చూపరాదని కులధర్మము అందరికి ఒక్కటేయని కంరణము కట్టమని భాస్కరాచార్యుని పదేపదే కోరెను.

తనవంశమును నిలమెట్టువారు లేకపోయిననూ, స్వకుల ధర్మరక్షణకు ప్రాణముల అగ్ని కాహుతి చేయుచున్న ఇతని త్యాగమునకు గుర్తుగా వైశ్యులు కొలతలు, తూనికలు, ద్రవ్యమును లెక్కించునపుడు, దాన, విక్రయగణనాదా కార్యములలో ఒకటి అనుటకు బదులు, లాభం రెండు మూడు అని లెక్కించవలెనని, ఆ లాభమును ధర్మకార్యములకు వినియోగించవలెననియు, వాసవీ కన్యక వైశ్యులనుద్దేశించి పల్కెను. సకలవైశ్యులు అందులకామోదించి హర్షధ్యానములుగావించిరి. ఉత్సాహము ఉరకలు వేయగా నేను నేను అనుచూ వృద్ధులు యువకులు ఒకరికంటె నొకరు ముందుగా కంకణధారణగావించమనుచు తొక్కిసలాట ప్రారంభమయ్యెను.

అంత వాసవి వైవ్యోత్తములారా! అందరూ అగ్నిప్రవేశముగావించి వంశమంతరించునట్లు చేయుట పాడిగాదు. గోత్రములనకు ఒక జంట చొప్పున 102 వృద్ధ దంపతులు మాత్రమే గుండ ప్రవేశములనకు అర్హులని పారిపోయిన 612 గోత్రీకులకు, గుండప్రవేశము గావించిన 102 గోత్రీకులకు తేడా తెలియుటకుగాను 102 గోత్రీకులైన వైశ్యులు యికమీదట 'ఆర్యవైశ్యు'లని పిలువబడుదురని వాసవి సెలవిచ్చెను. ఆ ప్రకారము 102 అగ్ని కుండములు వాసవికి ఒకటి మొత్తం 103 హోమకుండములను నిర్మించవలసినదిగా మల్హరుడు అనుభటునకు ఆనతిచ్చిన భాస్యరాచార్యుడు 'మాఘశుద్ధ విదియ' గురువారము ఆత్మార్పణ దినముగా ముహూర్తము నిర్ణయించి అందరికి కంకణములు కట్టుట పూర్తిజేసెను. మరునాడు 103 అగ్నికుండముల నేర్పరచి భాస్యరాచార్యునితో మహాత్మా! మా యజమానులైన వైశ్యులతో పాటు నేనునూ అగ్నిలో ప్రవేశించి మోక్షము నందగోరుచున్నాను. దయతో అనుజ్ఞను ఇండని కోరెన. అంత ఉత్తరదిక్కున అగ్నిప్రవేశమునకు ఏర్పాటుగావించకొనుమని పల్కెను.

మల్హరుని ప్రభుభక్తికి మెచ్చిన వాసవీ మల్హరుని వంశము వారు 'మైలారులను' పేరట వంశపారంపర్యముగా వైశ్యులచే పోషింపబడుదురుని పలికెను.

విష్ణువర్ధనుని సేనాని విక్రమసేనుడు నమ్మకస్తులయిన కొందరిని రాజమహేంద్ర

వరమునకుపంపి వైశ్యులతో పాటు వాసవి గుండప్రవేశముగావించి, ఆత్మార్పణము గావించుకొనునను విషయమును తెలియపరచెను. తాను మాయోపాయముచే వాసవిని బంధించి విష్ణువర్ధనుని కప్పగించి బహుమతులంద నిశ్చయించుకొనెను.

మరునాడు వాసవీ "కన్యాకావ్రత" దీక్షనుబూని అదిపరాశక్తియగు వింధ్యవాసినీ ఆలయమున తానొంటరిగా నారాత్రి గడుపవలెననియూ తనకెవ్వరూ రక్షకులుగా నుండకూడదనియూ తెలిపెను. గుండ ప్రవేశము చేయుదంపతులు తమ తమ బంధుమిత్రులకు, దాసదాసీ జనులకు వివిధ బహుమతులనిచ్చి 102 దంపతులు ఊహాతీత సౌందర్యరాశియైన వాసవిని అలంకరించి పల్లకిలో నెక్కించుకొని ఊరేగింపుగా వింధ్యవాసిని ఆలయమునకు వచ్చి భక్తిపారవశ్యంతో ఆదిపరాశక్తియగు కన్యకాపరమేశ్వరిని పూజించుకొని తమ తమ గృహములకు వెడలిరి. వాసవి ఆరాత్రి పద్మాసనమున ఆదిపరాశక్తికి అభిముఖమున గూర్చుండి ధ్యాననిమగ్నయైనది.

విష్ణువర్ధనుని సేనాని విక్రమ సేనుడు వాసవిని బంధించి తీసుకొనిపోవుట కిదే మంచి సమయమని ఆలయమున ప్రవేశించెను. దొంగచాటుగా వాసవీ ధ్యానమునందున్న చోటునక చేరుకొనెను. వాసవిచుట్టును వలయాకారముగా దేదివ్యమానమైన వెలుగ ప్రకాశించుచుండగా, దరిజేర ప్రయత్నించిన విక్రమసేనుని కన్నులు ఆకాంతి ప్రభావమునకు గురియై, భగబగమంటలతో భరించరాని వేదనతో, కన్నులు కనిపించకుండా పోయినవి. విక్రమసేనుడు వాసవి మహాత్మ్యము గ్రహించినవాడై తన దుర్బుద్ధిని ప్రకటించి క్షమించమని ఆమెను పరిపరి విధముల ప్రార్థించెను.

దయార్థ్రహృదయముగల వాసవి విక్రమసేనుని మన్నించి అతనికి చూపును ప్రసాదించెను. అతడు వెంటనే ఆమె పాదములపైబడి తన అపరాధమును మన్నించి కాపాడినందులకు,మరి మరి పొగడుచూ అప్పటినుండి ఆమెకు విధేయుడై ఆమెకు రక్షకుడుగా మారిపోయెను. అంతట వాసవి విక్రమసేనుని వంశమువారు 'వీరముష్టులను' పేర వైశ్యులకు పరమభక్తులై వైశ్యులచే పోషింపబడుదురని తెలిపెను.

వివాహ వార్తకై ఎదురు చూచుచున్న విష్ణువర్ధనునికి పెనుగొండ వచ్చిన దూతలు వాసవి అగ్నిగుండమున ప్రవేశింపనున్న వార్తను వివరముగా నెరిగించిరి. కోపమును భరించలేని రాజు విజయసింహుడను మంత్రిని పిలిచి వెంటనే సర్వసైన్యముతో పెనుగొండను ముట్టడించి అగ్ని గుండ ప్రవేశమును ఆపి వాసవిని గొనిరమ్మని ఆజ్ఞాపించెను. రాజు గారిని శాంతించమని వివాహేచ్ఛ నుండి తన మనస్సును

మార్చుకొనవలసినదిగా వినయముగా విన్నవించిన మంత్రిపై మండిపడిన రాజు తానే స్వయముగా సర్వసైన్యముతో బయలుదేరెను.

ఈ విషయము దెలిసిన వైశ్యులు భయకంపితులై వాసవికి దెలుపగా, మీరు భయపడవలసిన పనిలేదనియూ మన అగ్ని ప్రవేశ వార్త విన్న వెంటనే 'రాజు తల వేయి ముక్కలగు'నని శపించినది. తదుపరి వాసవి తన విరాట్ విశ్వరూపమును చూపినది. ఆమెలో భూమి, ఆకాశము, మహాసముద్రములు దశావతారములు, సకలదేవతలు ప్రపంచ ప్రళయమును విరాట్ రూపమును అందరూ దర్శించిరి.

"నేను సకల జగత్తునందును వ్యాపించియుందును. నేను బ్రహ్మను, నేనే విష్ణువును, నేనే శివుడను, నేనే ఆదిపరాశక్తికి మీరు స్వధర్మాచరణపరులై సుఖదుఃఖములు, జయాపజయములు, లాభనష్టములు మానావమానములను సమదృష్టితో స్వీకరింపుడు. తాబేలు తన అవయవములను తనలోనికి ముడుచుకున్నట్లు, మానవులు కోర్కెలను అణచుకొని తమ స్వాధీనమునందుంచుకొని, ధానధర్మములు చేయుచూ ప్రజోపయోగ కార్యములందు ముందుండి, సేవాభావముతో మెలగవలెననియూ, వాసవీ దేవాలయములు నిర్మించి, నాజన్మదినమందును ప్రతి శుక్రవారమందును, నాప్రతిమకు అభిషేకము పూజలు జరిపించుచూ నాయందే భక్తి భావమును నిల్పిన, నేను మీకు సకల సంపదలనిచ్చి కాపాడుచుందునని" తెల్పి విరాట్ రూపమును ఉపసంహరించుకొనెను. విరాట్ రూపము తొలగి తన నిజ రూపమును ధరించి వాసవి అగ్నిగుండ ప్రవేశము గావించిన వెంటనే 102 గోత్రీకులైన దంపతులు ఆనందముతో అగ్ని గుండముల దుమికిరి. అంతట ఆకాశము నుండి పుష్పక విమానములు వచ్చి 102 దంపతులను పరమ పదముకు (మోక్షమునకు) గొంపోయినవి. వాసవి జ్యోతి రూపమైన పరాశక్తిలో లీనమై అర్చావతారగా వెలిసెను. పెనుగొండ సమీపించిన విష్ణువర్ధన చక్రవర్తి వాసవీ గుండ ప్రవేశము గావించినదన్న వార్త చెవిని సోకినంతనే తలవేయి ముక్కలుగా పగిలిపోయి మరణించెను.

కొందరు సైనికులు వేగముగా వెళ్లి యువరాజగు రాజరాజేంద్రునకు, విమలాదేవికి చక్రవర్తి మరణవార్త వినిపించిరి.

యువరాజు చతురంగబలములతో తనతండ్రి మరణమునకు కారకులైన వైశ్యుల వంశ క్షయముగావించెదనని బయలు దేరెను. ఉన్నట్లుండి ఆకాశమున మబ్బులు క్రమ్మి మెఱుపులు ఉరుములతో వాతావరణము మార్పు చెందెను. అశరీరవాణి ఓ

యువరాజా! మీ తండ్రి పూర్వము చిత్రకంఠుడను పేరుగల్గిన గంధర్వుడు. కైలాసవాసుడగు సోమదత్తుని కుమార్తెయగు 'కీర్తికన్య'ను మోహించి వివాహమాడగోరెను. అందులకు అతడంగీకరించనందున వారిని భూలోకవాసులుగా జన్మింపుడని శపించెను. అంతట సోమదత్తుడు చిత్రకంఠుని నీవునూ భూలోకమున జన్మించి కామాంధుడవై పరాశక్తి కోపమునకు గురియై తల పగిలి దుర్మరణము పాలగుదువని శపించెను. నీ తండ్రి శాపవశమున మరణించి కైలాసమును చేరినాడు. నీవా పరాశక్తి స్వరూపిణియైన వాసవిని భక్తితో అర్చించి ఆ జగన్మాత కృపకు పాత్రుడవుకమ్ము అని పలికెను. అంతట ప్రశాంత వాతావరణమేర్పడెను.

రాజేంద్రుడు తన పరివారముతోను మంత్రులతోను పెనుగొండకు వచ్చి తల్లిదండ్రుల వియోగముతో బాధపడుచున్న వైశ్యపుత్రులనూరడించి, నిజపురమునకు పోయి తన తండ్రికి జరుపవలసిన అపరకర్మలను నిర్వహించెను.

11దినముల పిత్రుకార్యములు ముగిసిన తర్వాత రాజేంద్రుడు పెనుగొండ కరుదెంచి ఓ వైశ్యులారా! మా తండ్రి జన్మాంతర కర్మ వలన మరణించెను. విధినెవ్వరూ తప్పింపలేరు కదా! పిత్రువియోగ దుఃఖము మీకును నాకునూ సమానమైనది. ఇకమనం దుఃఖము నుండి తేరుకొనవలసియున్నదని ఓదార్చెను.

మీకును, మాకును ఆనందదాయకమైన స్నేహము వర్ధిల్లవలెను అందుకై నా రాజ్యమున నాల్గవ భాగమును మీకొసగుచున్నాను. ఇక మీరు సామాంతరాజులుగా కాక సర్వస్వతంత్రులై మీ రాజ్యములను పాలించుకొనుడని విరూపాక్షుని వైశ్య సామ్రాజ్యాధిపతిగా అభిషిక్తుని గావించెదననెను.

అంతట విరూపాక్షశ్రేష్ఠి సఖ్యతగోరిన రాజేంద్రుని స్నేహ హస్తము నందుకొని సంతోషమును ప్రకటించెను. ఈనాడు రాజు యివ్వదలిచిన రాజ్య సర్వస్వమును వాసవీ దేవికి సమర్పించెదనని పలికి, ఆమెకే పట్టాభిషేకము చేయవలసినదిగా కోరెను. అనంతరము భాస్కరాచార్యుడు ధౌమ్యుడను ఋషియు, శ్రీవాసవీదేవి పట్టాభిషేకమును వాసవి ప్రతినిధిగా విరూపాక్షుని యువరాజ్యాభిషేకమును జరిపించిరి.

అంతట విరూపాక్షశ్రేష్ఠి తాను వాసవికి ప్రతినిధిగా తన తండ్రి ఏర్పరచిన గణతంత్ర విధానమున రాజ్యపాలన గావించుచు, ధర్మమునతిక్రమించక, ప్రజానురంజకముగా పరిపాలన సాగింతునని ప్రతిజ్ఞ చేసెను. ప్రజలందరూ ఆనందపరవశులై కరతాళధ్వనులను చేసిరి.

భాస్కరాచార్యుడు వాసవీదేవిని ప్రసన్నముగావించుకొనుటకు ఆ మాత పూజా విధానమును ప్రజలకు వివరించుచూ ఆమె పవిత్ర నామావళి స్తోత్రము అందరిచే పలికించెను.

లక్షలాది మంది వాసవి నామావళిని స్తోత్రము చేయుటచే శ్రీవాసవి సంతసించి ప్రత్యక్షమై "భక్తులారా! నా ఆలయములు అన్ని దేశముల వెలయగలవనియూ, శైవ, శైష్ణవ, సమస్త మతములందునూ సమదృష్టి కల్గియుండుడనియూ, అహింసాయుత ధర్మమార్గము ననుసరించి, ధానధర్మములతో వైశ్య వంశము విశ్వవిఖ్యాతి గాంచుననియూ, నాచే అనుసరించబడిన యీ మార్గము 'సత్యాగ్రహం' అను పేర ప్రపంచమున పిలువబడునని వైశ్య వంశమున మహాత్ములుదయించి ఈ మార్గముననుసరించి విశ్వవిఖ్యాతిని గాంచుదురనియూ, రెండుగా చీలిన 612 గోత్రముల వైశ్యులు వివిధ ప్రాంతములకు పారిపోయినవారు పశ్చాత్తాపము నొంది, తిరిగి 102 గోత్రీకులతో కలిసి మహాసంఘముగా యేర్పడి, విశ్వకళ్యాణమును సాధించగలరని, వివాహము కాని బాలికను గౌరవ బాలికయగు కన్యక అనియు, వివాహము కాని బాలుని 'బాలనగరు' లనియు పిలువబడుదురనియు, అన్ని శుభకార్యములలోను వీరికి ప్రథమ తాంబూలము యివ్వవలెననియు, తెలిపి అందరిని ఆశీర్వదించి" అంతర్ధానమయ్యెను.

ఆనాటి నుండి నేటి వరకు వైశ్యులు వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయముల నిర్మించి వాసవి జన్మదినమైన ప్రతి శుక్రవారం అభిషేకాది విశేష పూజలు జరిపించుచున్నారు. ప్రతి సంవత్సరం ఆశ్వయజమాసమున శక్తికొలది నవరాత్రి ఉత్సవములు జరిపి ఆరాధించుచున్నారు. అమ్మ భక్తుల పాలిట కొంగుబంగారమై కాపాడుచున్నది.

ప్రతి సంవత్సరము వైశాఖశుద్ధ దశమి వాసవి జన్మదినోత్సవమును, ప్రతి సంవత్సరం మాఘశుద్ధ విదియ వాసవి విశ్వరూప సందర్శన దినము (ఆత్మార్పణ దినమును) వైశ్యులు ఆచరించుచూ అమ్మవారి కృపాకటాక్షముల వలన సుఖసంతోషములతో, అష్టైశ్వర్యములతో తులతూగుచున్నారు.

వాసవితో పాటు ఆత్మార్పణముగావించిన మీ మీ గోత్రీకులైన దంపతుల పేర్లు తెలుసుకొని శుభకార్యములందును, అశుభకార్యములందును వారిని స్మరించుకొనవలెను.

**వాసవీ కథ సమాప్తం**

| క్ర. సం. | గోత్రములు | దంపతుల పేర్లు |
|---|---|---|
| 1. | అగస్త్యస గోత్రము (అనప కుల – అనపాల – అనుపకుల – అనుపాల) | అభిరామాంబ రామచంద్రార్యులు |
| 2. | ఆత్రేయ గోత్రము (అరశిష్ఠ కుల – యెలిశెట్ల – అరసకుల – యాలుకుల – అనిశెట్ల – ఎలి శిష్టకుల – ఎలిశెట్ల – యరశిష్ఠ, హరిశిష్ఠ) | భ్రమరాంబ బాలార్కశ్రేష్ఠి |
| 3. | అచ్ఛాయనన గోత్రముల (అగ్రమూల – అఘ్యమూల – ఆర్ఘ్యమూల – అమలకుల) | రాజముఖ రాజేంద్రగుప్త |
| 4. | ఉగ్రశేనస గోత్రము (కుమార శిష్ట – కొమిరిశెట్ల – కుమిరిశిష్ట – ఉగ్రశిల– కోమరసష్టకంల) | రాజ్యలక్ష్మి ద్రవిణరాజశ్రేష్ఠి |
| 5. | ఉత్కృష్ణస గోత్రము (కన్య కుల – కానుకుల – కాసుకుల) | సమదర్శిని సోమదుడు |
| 6. | ఉత్తమౌజన గోత్రము (ఉతకాల – ఉతకుల – ఉతసిష్ట – ఉతకాల – ఉత్తమకుల) | కీర్తికాంత ఉత్పలాక్షార్యులు భీమాంబ |
| 7. | ఋష్యశృంగన గోత్రము (అనంతకుల) | పృధ్వీశగుప్త |
| 8. | ఔచిథ్యస గోత్రము (యనసకుల – యాసన – యానసఖి) | పుష్పాంబ ఘనాదిపశ్రేష్ఠి |
| 9. | కణ్వస గోత్రము (కర్ణకుల – కర్ణాట–కరుటకుల – కాటకుల కాటు – కమటకుల– శ్రేష్టకుండల) | చిత్రభాషిణి చిత్రసుభగార్యుడు |
| 10. | కందర్పన గోత్రము (చరకుల – చేగొడ్డకుల – శమనకుల – చేగోళ్ళ – చేగొండ – మనకుల– శ్రేష్టకుండల) | బాలామణి బలదేవ శ్రేష్ఠి |
| 11. | కపిలస గోత్రము (మందు – మందకుల – మండకుల – హస్తకుల) | పల్లవాంబ పాలహ్వాయశ్రేష్ఠి |
| 12. | కపీతస గోత్రము (వెంకాలకుల – వెంకోల) | రాగమంజరి, రాగాఖ్యశ్రేష్ఠి |
| 13. | కాశ్యపస గోత్రము (గణముఖి – గణపకుల – గుణముఖు) | నారీమణీ, నాగాభ్యశ్రేష్టి |
| 14. | కుత్సస గోత్రము (ఇక్ష్వాకుల – కదంబకుల) | ధనలక్ష్మి, ధనదగుప్త |
| 15. | కౌండిన్యస గోత్రము (ఘనలోల – ఘనశీల – గణశ్రీల ఘనశ్రీల) | ఋక్మవతి పావనశ్రేష్ఠి |

| | | |
|---|---|---|
| 16. | కౌంతేయన గోత్రము (కామశిష్ట – కామిశెట్ల) పూతాత్మార్యులు | చంద్రముఖి, |
| 17. | కౌశికస గోత్రము (కకపాల – కనకపాల) | ధర్మాంబ, ధక్షణాహ్వాయశ్రేష్ఠి |
| 18. | కృష్ణ గోత్రము (ధనికుల–ధనకుల –ధనదకుల– ధేనుకుల) | అమృతభాషిణి గౌతమశ్రేష్ఠి |
| 19. | గార్గ్యస గోత్రము (ప్రహిణికుల – పమిడికుల– పైడికుల) | పల్లవాంబ మల్లాఖ్యశ్రేష్ఠి |
| 20. | గృత్స్నమదన గోత్రము (ఇనుపకుల – ఇనుకుల – ఇపేసరేల – ఇస – ఇషువ) | విచక్షణాంగి ధక్షణాహ్వాగశ్రేష్ఠి |
| 21. | గోపకస గోత్రము (ఇంచుపకుల – గొంకుల – ఇంచు పాహ్వాయ – గోపకుల – గుంటకల | చంద్రరేఖ శృంగధామశ్రేష్ఠి |
| | – గోటకుల – ఘోటక) | |
| 22. | గౌతమస గోత్రము (గంధశీలకుల – గంధశిల – గంధశీల – గ్రంధిశిల) | జాహ్నవి జమదగ్నిగుప్త |
| 23. | చక్రపాణిస గోత్రము (చక్రమూలకుల – చంద్రకుల – చంద్రమూల– చక్రమాలస) | కళావతి చంద్రాఖ్యశ్రేష్ఠి |
| 24. | చామర్షణస గోత్రము (పెద్దశ్రేష్ట – పెద్దిశిష్ట – బధశిష్ట పెద్దిశెట్ల – బద్దశిష్ట) | నీలాంబ నందాఖ్యశ్రేష్ఠి |
| 25. | జడభరతన గోత్రము (గుండకుల – దూరశిష్ట) | పల్లవపాణి, పల్లవశ్రేష్ఠి |
| 26. | జతుకర్ణన గోత్రము (చంద్రమూల – చంద్రమశిష్ఠ – చంద్రమూల – చంద్రశిష్ట | అనునిత అనంతశ్రేష్ఠి |
| | – చందమూల – చందకుల) | |
| 27. | జంభసూదనస గోత్రము (త్రిమూలకులు) | పోతనమాంబ, భోగాఖ్యశ్రేష్ఠి |
| 28. | జరత్కారస గోత్రము (ఛన్నకుల – జానికుల – జనకుల – జానకుల – జాను – జ్యాను) | విమల కపిలాచార్యుడు |
| 29. | జాబాలిస గోత్రము (నురి శిష్టకుల – సూరశిష్టకుల) | అభినవాంబ, అమలశ్రేష్ఠి |
| 30. | జాభ్రేయస గోత్రము (శనిశెట్ల – చనశిష్ఠ – చినిశిష్ట – చినిశెట్ల – శినశెట్ల – శెనిశెట్ట) | తారకావళి వామనార్యులు |

| | | |
|---|---|---|
| 31. | జీవన్తిస గోత్రము (భూతిలాశిష్ట – భూమశిష్ట – వృద్ధికుల) | కనకాంగి, కుముదాఖ్యశ్రేష్ఠి |
| 32. | తరణిన గోత్రము (త్రివిక్రమశిష్ట – త్రివిక్రకుల) | ఇందుముఖి, విద్యాఖ్యశ్రేష్ఠి |
| 33. | తిత్తిరిన గోత్రము (భమదకుల – భ్రమద – –భ్రమర – బ్రహ్మకుల – భ్రవద) | కమలావతి గజసత్యశ్రేష్ఠి |
| 34. | త్రిజటన గోత్రము (ఉపరికల – ఉశీర – ఉప్పాల – ఉశిరికల) | చంచలాక్షి పావనాఖ్యశ్రేష్ఠి |
| 35. | త్రైత్రేయన గోత్రము (చిదురుపేళ్ళ – చిద్రుపేళ్ళ – చతురపేళ్ల – చిద్రూపకుల) | భ్రమరామణి దంతునామార్యులు |
| 36. | దాల్భ్యస గోత్రము (పటనశిష్ట – పటినకుల – పటన – ఫలకకుల – పలకలకుల) | మంజువాణి సుందరాఖ్యశ్రేష్ఠి |
| 37. | దూర్వాసన గోత్రము (దిదశ – దినకుల– దెంతకుల – దంతకుల – దెంతాశుల) | అర్కమాంబ మల్లాఖ్యశ్రేష్ఠి |
| 38. | దేవరాతన గోత్రము (హీరరాజ – హరీత– హిరరాశికుల) | కుందరదన, గోవిందగుప్త |
| 39. | దేవవల్భ గోత్రము (ఉశిరికుల – దేవశెట్ల – దేవకుల – దేశిష్ట) | అబ్జముఖి జామదగ్నిశ్రేష్ఠి |
| 40. | నారదస గోత్రము (పాలకకుల – పలకల) | కమలాక్షి, సమదాఖ్య శ్రేష్ఠి |
| 41. | నేత్రపాదన గోత్రము (చందోగు – చందకకుల – ఛందోగు – చంద్రకుల) | కమలాక్షి సమదాఖ్య శ్రేష్ఠి |
| 42. | పరస్సరాయణ్యస గోత్రము (తువ్వశిష్ట– పౌలస్త్యకుల– శ్రీపుంశిక) | హల్లంతాంబ |
| 43. | పల్లవస గోత్రము (గణపకుల – ఘంటకుల – ఘంటారుల – ఘంటసుకుల – ఘంట స్థూల) | ధనలక్ష్మి దనంతగుప్త |
| 44. | పవిత్రపాణిస గోత్రము (దయశిష్ఠకుల–దశెట్లకుల – దశిష్ఠకుల – దేశట్ల – దేశిష్ఠకుల – దైశిష్ట | లోలాంబ లోకాహ్వాయశ్రేష్ఠి |
| 45. | పారాశర్యస గోత్రము (కామధేను – పడగశిల పడిగిశిల–కమరశిల–పాంచాళ–ప్రాణసుల–పాణు సులకుల–ప్రాణశీలకుల–పావళ్ల–ప్రాగాల్భలకుల – ప్రౌఢశీల– పాపాళ్ల – పాపాల– పాంబాళ) | కమలాపతి గౌరాఖ్యశ్రేష్ఠి |

| | | |
|---|---|---|
| 46. | పింగళసగోత్రము (అర్ఘ్యకుల–ఆయనకుల–ఐనకుల | సౌధామిని బంభరార్యులు |
| 47. | పుండరీకస గోత్రము (అనుశిష్ట–క్రానుకుల–తౌంటికుల) | చంద్రకళ చంద్రమౌళీ శ్రేష్ఠి |
| 48. | పూతిమాషస గోత్రము (తర్యుటి–తునిశెట్ట తూర్యాటకుల–తులశిష్ఠ – తులిశెట్ల – తులసి – తోటకుల తోటికుల) | తనుమధ్య ధృతసత్యశ్రేష్ఠి |
| 49. | పౌంద్రకస గోత్రము (పుంశి మాంశుకుల – పుంశి మాస – పోలిశెట్టి – ప్రోశిష్ఠకుల – ప్రోలి – ప్రోలేఖ పోషికుల) | సమదర్శిని సౌధాఖ్యశ్రేష్ఠి |
| 50. | పౌలస్త్యస గోత్రము (గోశీల – ఉత్తమగోశీల – పల్లవగోశీల – పటుగోశీల – శ్రీగోశీల – భీమగోశీల–నందిగోశీల– పునగోశీల–సూర్యకుల–గోశ్రీల – శ్రీలగోశీల–శ్రీపుంసకు – పునగశిల – సత్యగోశీల) | సుబోధిని సింహసేనార్యులు |
| 51. | ప్రచీనస గోత్రము (వెనిశెట్ల – వినిశిష్టకుల – యెనిశెట్ల వెన్నశిష్టకుల – ఎనిశెట్టి – వెలుశీష్ట – చనశిష్టకుల – వెలిశెట్ల) | మోహిని పవిత్రపాణిశ్రేష్ఠి |
| 52. | ప్రాభాతసగోత్రము (ఉద్యాహకుల – పెండ్లికుల –రవిశిష్ట) | కుసుమాంబ, కుసుంబశ్రేష్ఠి |
| 53. | బృహదశ్వస గోత్రము (పేరు శిష్ట – పేరిశెట్ల – పేరిశిష్టకుల – పైరుశిష్ట – పేరిశిష్ట) | బాలామిని జనార్ధన శ్రేష్ఠి |
| 54. | బోధాయనస గోత్రము (బుద్ధికుల – బుధనకుల) | దంతపతి అమృతారాఖ్యశ్రేష్ఠి |
| 55. | భారద్వాజస గోత్రము (బలిశిష్ట–బలిశెట్ల – బలిశేష్ఠ – బలిశిష్ట) | సమశీల సకలాఖ్యశేష్ఠి |
| 56. | భార్గవస గోత్రము (పృధి విశిష్ట – పృధ్విశ్రేష్ట) | చిత్రరేఖ, కుశలాహ్వాయశ్రేష్ఠి |
| 57. | మందపాలన గోత్రము (విన్నన – వెనుకల – విన్నకుల – వినుకుల – యెన్నకుల – వెన్నకుల) | భామామణి భాస్కరాచార్యులు |
| 58. | మానవస గోత్రము (మన్యకుల – మన్యుస – మానాభా – మానసకుల – మానాచ్ఛ) | మణిమంజరి ఆదిత్యగుప్త |

| | | |
|---|---|---|
| 59. | మరీచిన గోత్రము (దీక్షమ శిష్ఠన–దీక్షమకుల–దీక్షమ శ్రేష్ఠ) | ధనవతి<br>ధర్మాఖ్యశ్రేష్ఠి |
| 60. | మార్కండేయస గోత్రము (మోదుకుల – మోరు కుల – మూర్కుల – మోర్కాలకుల – మోరుక – మోరుస – కేశలశిల | శ్యామలాంబ<br>కృష్ణశ్రేష్ఠి |
| 61. | మునిరాజస గోత్రము (పద్మశిష్టస – పద్మశిల – పద్మశెట్ల – పద్మశ్రేష్ట) | సరస్వతి<br>సరసశ్రేష్ఠి |
| 62. | మైత్రేయస గోత్రము (మద్దికుల – మదనకుల – మధ్యకుల– మధ్యసకుల – మిధునకుల – మైత్రికుల | కాళీవతంస<br>కాలకంఠశ్రేష్ఠి |
| 63. | మౌసలస గోత్రము (చంద్ర చందకుల – సందకుల చందక– చందాలకుల – చంగాలకుల) | హేమారేఖ<br>స్వర్ణరధశ్రేష్ఠి |
| 64. | మౌంజాయనస గోత్రము (ముంజు – నాభీలకుల – – నాభీలన – మునికుల – నాబిళ్ల – మూలకుల) | మణిశలాక<br>కందర్పశ్రేష్ఠి |
| 65. | మౌద్గల్యస గోత్రము (నాభిళ్ళకుల – నాభీలకుల – – నాభీలన – మునికుల – నాబిళ్ల – మూలకుల) | మేదాంబ<br>మార్కండేయ శ్రేష్ఠి |
| 66. | యాస్కస గోత్రము (వ్యాళకూలస – వెలిగోళ్ళ – యెలిగోళ్ళ యెలిగోళ్ళ – వెలగాల) | వృధ్విదేవి<br>పృధునామశ్రేష్ఠి |
| 67. | యాజ్ఞవల్క్యస గోత్రము (అభిమంచికుల – అభిముంజి) | ధనదాంబ,<br>మూలార్యులు |
| 68. | వుటకస గోత్రము (అనుమర్షణకుల) | ప్రోల్లాసిని, పీనవక్షార్యులు |
| 69. | వరతస్తున గోత్రము (మాసంత – మాషాంతకుల) | చింబాధరి,<br>పీనవక్షార్యులు |
| 70. | వరుణస గోత్రము (వెలిశెట్ల – ఏలశిష్టకుల – వెలశిష్ట వరుణశిల – వెలశిష్ట – వసంత – శిరిశేష్ట – ఎలిశెట్ల) | పల్లవాంబ<br>భోగాఖ్యశ్రేష్ఠి |
| 71. | వసిష్ఠస గోత్రము (వస్తిన – వస్తికుల – వస్త్రకుల) | హేమాంగి<br>మత్స్యధ్వజాచార్యులు |
| 72. | వామదేవస గోత్రము (ఉపలాలకుల – ఉపమకుల – ఉపనుకుల – ఉపన – ఉపమన్య) | దేవాంబ<br>భోగాఖ్యశ్రేష్ఠి |
| 73. | వాసుదేవస గోత్రము (భీమవిష్టకుల–భీమశిల–భీమశ్రేష్టకుల) | ఇభయాన నాగాహ్వాయశ్రేష్ఠి |
| 74. | వాయవ్యస గోత్రము (మంగమకుల – ప్రకశిష్ట – –ప్రకాలకుల వక్కాల – వంగమకుల – వంగమూల – మంగము) | భూమాంబ, బ్రహ్మార్యులు |

| | | |
|---|---|---|
| 75. | వాల్మీకిస గోత్రము (శుకాలకుల – సకాళ్ళ – శాంతికుల – సుశాల – సుశాల – సుసాలకుల – సురసాల–సుశోళ్ల– సాంతాల | విధురాంబ మాధవార్యులు |
| 76. | విష్వక్సేనస గోత్రము (విపరిశెట్ల – ఉపరిశిష్ఠ – విపరిశిష్ఠ – విబిలిశెట్ల పరిశిష్ఠ – యిపరిశిష్ఠ | సోమప్రభ సింహధ్వజశ్రేష్ఠి |
| 77. | విశ్వామిత్రన గోత్రము (విరమశిష్ట – విక్రమశిష్ఠకుల విమరశెట్ల) | కంబకంఠి కపిలార్యులు |
| 78. | విష్ణువృద్ధన గోత్రము (పిప్పల – పుష్పాల – పుష్పాలకులు) | వాసంతిక, అర్ధనారీశశ్రేష్ఠి |
| 79. | వైరోహిత్యస గోత్రము (వసంతకుల) | పిప్పలాంబ నాగధ్వజశ్రేష్ఠి |
| 80. | వ్యాసస గోత్రము (ధనధకుల–ధనగుకుల–ధేనుకుల– ధనగుండ) | మంజువాణి, గుణపుంజపుగుప్త |
| 81. | శరభంగస గోత్రము (క్రమశిష్ట – కాశేట్ల – క్రమ శ్రేష్ఠకుల) | నీలవేణి, భానుగుప్త |
| 82. | శార్ఙరవస గోత్రము (గుండకకుల – గోండక – గుంటకుల–గుండుకుల) | కృష్ణాంబ నాగాహ్వాయశ్రేష్ఠి |
| 83. | శాండిల్యస గోత్రము (తుప్పాలకుల) | పుష్పధామ విద్యాఖ్యగుప్త |
| 84. | శ్రీవత్సస గోత్రము (చిలకుల – స్త్రీలకు – శ్రీరంగకుల శ్రీలకుల) | ప్రభావతి, పత్మనాభశ్రేష్ఠి |
| 85. | శ్రీధరస గోత్రము (శిరిశెట్ల – శినిశెష్ట – శిరిశెష్టకుల శిరిశిష్ట – శ్రీశిష్ట | నవనీతాంగి విన్నాఖ్యశ్రేష్ఠి |
| 86. | శుక్లస గోత్రము (శ్రీకాలకుల – శిరిసాల – శిరిసాల పూసాల – శిరిసోల్ల – శిరపిళ్ల – సిరిపిళ్ల) | విన్నమాంబ విశ్వనాథశ్రేష్ఠి |
| 87. | శౌచేయస గోత్రము (ఇల మంచికుల – యలమంచి – ఎలమంచి – హేలమంచికుల) | మేదాంబ వీరభద్రాచార్యులు |
| 88. | శౌనకస గోత్రము (కమలకుల – శౌనక – తృకశిష్టకుల దనదకుల – శనకాల – సనశెట్ల) | గంగాభవాని విద్యాధర శ్రేష్ఠి |
| 89. | సత్యస గోత్రము (అందిరకుల – చింతకుల – –న్యందికుల – చింతమశిష్ట – చిత్యకకుల – చింతాల) | చిత్రాంగి విన్నవరేణ్యగుప్త |
| 90. | సనకస గోత్రము (శనగకుల – శాసకుల – శనకుల –సానకుల – సనకాల – సనకుల) | సుందరి జీమూకశ్రేష్ఠి |

| | | |
|---|---|---|
| 91. | సనత్కుమారస గోత్రము (డంకారకుల – ఠంకారకుల – ముద్దుకుల) | రాజముఖి<br>రాజేశ్వర శ్రేష్ఠి |
